మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి




## మండలంలో జిల్లా కలెక్టర్

# సుడిగాలి పర్యటన

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమాన్ని ఈ నెల 5 వ తేదీ నుంచి 9 వరకు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కృష్ణ మండలంలోని తహశీల్దార్, యూనియాన్ బ్యాంక్, ఎంపీడీవో కార్యాలయాలను ట్రైనీ కలెక్టర్ గరీమ నురిలాతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో పలు రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సుచించారు. యునియాన్ బ్యాంకు లో రైతుల రుణమాఫీ వివరాలు కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం రెండవ విడత రూ1లక్ష 50వేల రుణమాఫీ చేయడంతో రైతులకు అందుబాటులో ఉంటు ఎలాంటి ఇబ్బందులు కల్గించకుండా రుణాలు రెన్యువల్ చేయాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కృష్ణ సమీపంలోని పుష్కరఘాట్ దగ్గర కృష్ణ నది వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వరద ప్రవాహం గురించి మండల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్ని ప్రజలను అప్రమత్తం చెయ్యాలని హెచ్చరికలు జారీచేశారు.


2లో








- చైర్మన్ రాజీనామాతో ఎన్నికల వేడి
- రేసులో విష్ణువర్ధన్‌రెడ్డి, మంజులా రెడ్డి
- ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న అధికారులు




## సహకార ఎన్నికలపై

# డైరెక్టర్ల గురి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ ఎన్నికకు సంబంధిత సహకార శాఖ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. అనారోగ్య కారణాల వల్ల ఇబ్బందులు బడుతున్న డిసిసిబి చైర్మన్ చిట్యాల నిజాం పాషాను జులై 30వ తేదీనా తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్ ఎన్నిక అనివార్యం అయింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సహకార బ్యాంక్ పరిధిలో మొత్తం 15 మంది డైరెక్టర్లు ఉన్నారు. సింగిల్ విండో చైర్మన్ల ద్వారా ఎన్నికైన వీరు డిసిసిబి చైర్మన్‌ను ఎన్నుకోవలసి ఉంది. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో మొత్తం 15 మంది డైరెక్టర్లలలో 12 మంది వారే ఉన్నారు. మిగిత ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు ఉన్నారు. అయితే డిసిసిబి చైర్మన్ నిజాం పాషా రెండేళ్ళపాటు పదవిలో కొనసాగారు. అనారోగ్యం కారణంగా ఆయన విధులకు రాకపోవడంతో ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా డిసిసిబి వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్యను కొనసాగిస్తున్నారు. గత నెల 30న చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో


మిగతా 2లో


## 5 రోజులపాటు

# స్వచ్ఛదనం - పచ్చదనం





- ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
- అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలల్లో చెట్లను నాటాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆగస్టు 5 నుండి 9 వరకు 5 రోజులపాటు ప్రణాళిక ప్రకారం రోజూ వారీ షెడ్యూల్డ్ ననుసరించి "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. పండుగ వాతావరణం తలపించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టి అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, వార్డ్ కమిటీలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమ నిర్వహణ పై ఎం.పి.డి.ఓలు, ఎం.పి.ఓ.లు, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమంను ప్రతి మండల, గ్రామపంచాయతి వారీగా టీంలను ఏర్పాటు చేసిన టీమ్ ల సమన్వయంతో ప్రభుత్వం సూచించిన మేరకు స్పష్టమైన ప్రణాళికతో కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమం పై మండల స్థాయి లో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన టీమ్ లకు శుక్రవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించి కార్యక్రమం ఉద్దేశం వివరించాలని సూచించారు. 5వ తేదీకి ముందుగానే స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ ఉద్దేశ్యాన్ని, కార్యక్రమ వివరాలు తెలియజేసేలా ప్రభుత్వ కార్యాలయాలు, ఇన్స్టిట్యూషన్‌లు, పిహెచ్సి మొదలగు ప్రభుత్వ భవనాల ప్రహరి గోడలపై పెయింటింగ్ చేయించాలన్నారు. ఆగస్టు 5 న స్వచ్ఛ దనం పచ్ఛదనం కార్యక్రమం ప్రారంభించాలని, అదేవిధంగా ర్యాలి చేపట్టాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సభ్యులు ఆగస్టు 5 నుండి 9 వరకు చేయవలసిన కార్యక్రమాలు గురించి చర్చించాలని అన్నారు. వీధి కుక్కల బెడద, ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేయుట గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటినుండి వేరు చేసిన చెత్త,వ్యర్థాలు సేకరించి కంపోస్టు తయారీ చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు పారిశుధ్యం,మొక్కలు నాటుట,వ్యక్తిగత పరిశుభ్రత,సీజనల్ వ్యాధులు,ప్లాస్టిక్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలంపై వ్యాసరచన,వకృత్వ పోటీలను నిర్వహించాలని గెలుపొందిన వారికి బహుమతులను అందించాలన్నారు.పబ్లిక్ ప్రదేశాలు, వీధులను, పాఠశాలల్లో, పి.హెచ్. సి.లు,పబ్లిక్ ఇన్స్టిట్యూషన్ లలో పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. శ్రమదానం ద్వారా జంగిల్ క్లియరెన్స్ చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత టాయిలెట్ లు లేకుంటే గ్రౌండింగ్ చేయాలని,జిల్లాలో 593 ఆన్ లైన్ లో దరఖాస్తు వచ్చాయని,వాటిని వెరిఫై చేసి పంపించాలని,డి.అర్.డి. ఏ ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 6 వ తేదీన త్రాగు నీటి వనరులు ట్యాంకు లు క్లీన్ చేయాలని ఆదేశించారు.ప్రతి రోజూ క్లోరినేషన్ నిర్వహించాలని అన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ లేని 350 గజలకు అంటే ఎక్కువ ఉన్న భవనాలు గుర్తించి నిర్మాణం చేసుకునేలా వారికి అవగాహన కలిగించాలని అన్నారు. ఆగస్టు 7 న వరద నీరు ప్రవహించేలా డ్రైన్ లు పూడిక తీయాలని, లోతట్టు ప్రాంతాలు,నీటి నిల్వ ఉండే ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పబ్లిక్ ప్రదేశాలు పరిశుభ్రం చేయాలని ,రోడ్ల పై గుంతలు పూడ్చాలని అన్నారు. ఆగస్టు 8 న ఆరోగ్యం,వీధి కుక్కల బెడద పై దృష్టి సారించాలని అన్నారు.సీజనల్ వ్యాధులు,డెంగ్యూ,మలేరియా దోమల కాటు ద్వారా వ్యాపించకుండా మహిళా స్వయం సహాయక సభ్యులు, ఆశా వర్కర్ లు ప్రజలకు ముందు జాగ్రత్తలు తీసుకోనేలా అవగాహన కలిగించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని గ్రామ పంచాయతీ లు,పట్టణ ప్రాంతాల్లో జ్వర సర్వే నిర్వహిస్తారని అన్నారు. జ్వరాల రిపోర్ట్ అయితే ఆ ప్రాంతం లో విస్తృతంగా పరిశుభ్రం, ఆంటీ లార్వా, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయిల్ బాల్స్ తయారీ చేసి నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా వదలాలని సూచించారు. గాంబూషియా చేపలను వాటర్ ట్యాంక్ లలో వదలాలని అన్నారు..పట్టణ ప్రాంతాల్లో జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేని చోట ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు సంవర్ధక శాఖ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్‌ల సహకారంతో కుక్కల పై సర్వే చేయాలని అన్నారు.మనుషుల పై దాడి చేసే కుక్కలను గుర్తించి వాటికి స్టరీలైజ్ చేయాలని అన్నారు. ఆగస్టు 9 న అన్ని పబ్లిక్ ప్రదేశాలు,ఇన్స్టిట్యూషన్ లు పరిశుభ్రం చేయాలని అన్నారు. శుక్రవారం డ్రై డే గా పాటించాలని,నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గ్రామాలలో, పట్టణాల్లో క్లియర్ చేయాలని అన్నారు. హాస్టల్, మిడ్ డే మీల్స్, నివేశన స్థలాలు ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండా చూడాలని, పబ్లిక్ ఇన్సిట్యూట్ లు, కమ్యూనిటి హాల్ల ప్రహరి గోడను ఆనుకొని లోపల బయట మొక్కలను నాటాలన్నారు.


మిగతా 2లో

## మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

మండల నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా నది వైపు వెళ్ళవద్దని నది ప్రవాహం ఎక్కువ ఉండటం వల్లన మత్స్యకారులు చేపల వేటకు, పశువుల కాపర్లు మేతకు పశువులను అటు వైపు తీసుకువెళ్ళవద్దని సుచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆగస్టు 5 నుంచి ఆగష్టు 9 వరకు గ్రామ పంచాయతీల వారిగా గ్రామాలలోని ప్రతి వార్డులో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చటం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఎంపీడీవో జానయ్య కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, తహసిల్దార్ దయాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, ఎంపీవో విజయలక్ష్మీ, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, బస్వరాజ్,ఏఎస్ఐ సురేందర్, కథలప్ప, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహకార ఎన్నికలపై డైరెక్టర్ల గురి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు ఎన్నికపై డైరక్టర్లు దృష్టి సారించారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన డైరెక్టర్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన డైరెక్టర్ మంజులా రెడ్డిలు చైర్మన్ పదవి కోసం రేసులో ఉన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపి డా॥ మల్లు రవి ద్వారా విష్ణువర్ధన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. మంజులా రెడ్డి మాత్రం నేరుగా సిఎం అనుచరులపై ఒత్తిడి తెచ్చి డిసిసిబి పిఠాన్ని అధిషించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు ఈ విషయంలో జోక్యం చేసుకొని మెజార్టీ డైరెక్టర్లు ఉన్న టిఆర్‌యస్ వారిని తమవైపు తిప్పి డిసిసిబి చైర్మన్ పదవిని కైవసం చేసుకొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, సహకార బ్యాంక్ డైరెక్టర్లతో మంత్రి జూపల్లి సుధీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా చైర్మన్ రాజీనామాను ఆమోదించినట్లు జిల్లా సహకార అధికారి తెలిపారు. చైర్మన్ పేరును ప్రతిపాదించారు అని డిసిసిబి అధికారులను కోరినట్లు ఆమె పేర్కొన్నారు. నియమనిబంధనల ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు డైరెక్టర్లచే చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆమె తెలియజేశారు. 2021 ఫిబ్రవరిన మక్తల్ నుండి సింగిల్‌విండో చైర్మన్‌గా ఎన్నికైన నిజాం పాషా అనూహ్యంగా చైర్మన్ పదవిని దక్కించుకున్నారు.

## 5 రోజులపాటు స్వచ్ఛదనం - పచ్చదనం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని ప్రతి అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలల్లో నిమ్మ, కరివేపాకు, బోప్పాయి, మునగ చెట్లను నాటాలని సూచించారు. ఇంటింటికి మొక్కలు పంచడంతో పాటు వారితో ఆ మొక్కలను ఖచ్చితంగా నాటించాలన్నారు. కొట్టివేసిన తుమ్మచెట్లను రోడ్లకు ఇరువైపుల నాటే మొక్కలకు ఫెన్సింగ్ ఉపయోగించాలన్నారు. 5వ తేది నుండి 9 వరకు నిర్వహించే కార్యక్రమాలలో ప్రతిరోజు శానిటేషన్, ప్లాంటేషన్ కార్యక్రమాలు జరగాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు వంటి వాటిని మనం వాడకుండా మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని బాద్యతగా చేపట్టి కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.అర్.డి. ఓ నర్సింహులు,ఇన్చార్జి డి.పి. ఓ రామిరెడ్డి,డి.ఎఫ్. ఓ సత్య నారాయణ,డి.యం.హెచ్. ఓ డా.పద్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి : ఎస్సై సిహెచ్ కుర్మయ




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఎస్సై కుర్మయ్య ఆధ్వర్యంలో నర్వ పోలీసులు ముమ్మ రంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు.

# పార్టీ బలపడడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### - బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్





**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో భారతీయ జనతా పార్టీని బూతు స్థాయిలో బలపరచడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ అన్నారు. ఆయన మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఖానాపురం భాస్కర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామాల్లో బిజెపి సత్తా చాటాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచే రైతు రుణమాఫీ విషయంలో చెప్పేదొకటి చేసేది ఒకటిగా ఉందని విమర్శించారు మండలంలో నూతన విద్యాసంస్థలను నెలకొల్పాలని అదేవిధంగా అణువుగా ఉన్న ఈ మండలంలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి సొంత మండలం అయినందున అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై ఎమ్మార్పీఎస్ వేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. దీనికి కృషిచేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలపడంతో పాటు మందకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తి గొప్పదని కొనియాడారు. అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు సైదులు జగన్మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి సైదులు సంజీవరావు శివ రమేష్ శ్రీకాంత్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ఎంపిడివో రమణారావు





**చిన్నంబావి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చెయ్యాలని ఎంపిడిఓ రమణారావు అన్నారు. ఎంపిడిఓ మండల కేంద్రంలోని కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో కలిసి స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమ నిర్వహణ విజయవంతం చేయాలన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను వివరించారు. ఆగస్టు 5న గ్రామాలలో, స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బల్ పాషా, ఏపిఎం మద్దిలేటి,ఐసీడీఎస్ సూపర్వైజర్, అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రత్యేక అధికారులు హాజరు కావడం జరిగినది.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### -కాంగ్రెస్ నాయకురాలు సీబీ శ్రీపూజిత -క్రిస్టియన్ కాలనీలో వన మహోత్సవం



**మగబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సీబీ శ్రీపూజిత అన్నారు. జిల్లా కేంద్రం 48వ వార్డు క్రిస్టియన్ కాలనీలోని కమ్యూనిటీహాల్ లో శుక్రవారం 75వ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి మొక్కలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె పలువురికి మొక్కలు అందజేశారు. సీబీ శ్రీపూజిత మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదామని కోరారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ దాగి ఉందన్నారు. విరివిగా చెట్లు ఉండడం వల్ల వాతావరణం సమతూల్యంగా మారి సకాలంలో వర్షాలు కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారి యాదమ్మ, ఆర్పి దివ్య, ఈసీ అంజమ్మ, నాజియ, జయశీల తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉప కులాల 60 సంవత్సరాల కల నెరవేరింది

### - బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు బంగారి వెంకటేష్



**రాజాపూర్, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక తీర్పని బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు బంగారి వెంకటేష్ పేర్కొన్నారు. మాదిగ -మాదిగ ఉప కులాల 60 సంవత్సరాల కల నెరవేరిందని, ఏబీసీడీ వర్గీకరణతో మాదిగలకే కాకుండా ఉప కులాలందరికి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గత 31 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి తెర పడినట్లు అయిందని పేర్కొన్నారు. గతంలోని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో శాసన సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వనికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. దుష్ట శక్తుల కుట్రలను తలదన్నే రీతిలో భారతదేశ సర్వో న్యాయ స్థానం తమ తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పించిందన్నారు. గతంలో తాను కూడా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, ఎన్నో పోరాటాలు చేసామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక తీర్పులో ప్రధాన భూమిక పోషించిన మందకృష్ణ మాదిగ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఇందిరమ్మ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నూతన ఎస్సైగా ఇందిరమ్మ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ వెళ్లి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఇందిరమ్మను సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంచలించలిగా ఎదిగి ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇందిరమ్మకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీశైలం, ముఖ్య సలహాదారు బీసమల్ల ఆనంద్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు కోశాధికారి కొంకి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు ముర్రుపాలు ఎంతో మేలు చేస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాలింతలు గర్భవతులను చిన్నారులను సమావేశపరిచి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలిపారు అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులకు బాలింతలకు ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పౌష్టికాహారం గురించి వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు రవళి తామర అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ నాగమణి నిర్మల మల్లీశ్వరి మంగమ్మ ఆశా కార్యకర్తలు సుమతి చెన్నమ్మ ఉష పార్వతి లక్ష్మీ జిలేఖ సరస్వతి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై హర్షం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఎసీవర్గీకర్ణకు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పలీ వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బానిసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ నిలబెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షుడు సూతరి కృష్ణ, మగనూర్ మండల అధ్యక్షుడు కర్రెప్ప ,మండల నాయకులు బండారి బస్వరాజు, గార్లపల్లి అశోక్, ఆనంపల్లి సాయిలు, ఉజ్జెల్లి అంబేద్కర్ సంఘం కోటిక్య వెంకటేష్, సత్యరం తిమ్మప్ప, లింగంపల్లి ఆంజనేయులు, వద్వట్ డీలర్ హన్మంతు ,వర్కూర్ పెద్ద నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**తెలకపల్లి మేజర్న్యూసు:** మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థిని ఆత్మ అత్యాయత్నానికి పాల్పడింది. దీనికి సంబంధించి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డైసీ సునాలినీ అందించిన వివరాల ప్రకారం గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని గురువారం అర్ధరాత్రి బట్టలు ఉతికే సర్ఫ్ లిక్విడ్ని తాగుతుండగా తోటి విద్యార్థి అడ్డగించింది. దాంతో స్థానిక నర్సు సహాయంతో 108లో నాగర్కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యా యత్నాని కారణం ఇంటిదగ్గర తల్లిదండ్రులు గొడవే కారణం అని తోట విద్యార్థులతో ఆవేదన వ్యక్తం చేసిందని ఆమె తెలిపారు. ప్రస్తుతం విద్యార్థిని జిల్లా కేంద్రం లోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. ఈ సంఘటన మండల కేంద్రంలో చర్చని యా అంశానికి దారితీసింది. విద్యార్థులపట్ల సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణమని ప్రజలంటున్నారు.

# ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణింపు

## - గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో ఆంజనేయులు





**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆరోగ్యంగా ఉంటేనే చదువు పట్ల ఆసక్తి కలిగి రాణించ వచ్చునని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వసతి గృహ పరిసరాలను అదేవిధంగా వంట గదికి వెళ్లి విద్యార్థినీలకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థినీలతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థినిలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించకుండా విద్యా ప్రమాణాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని అన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని కాబట్టి ప్రణాళిక బద్ధంగా చదవకోవాలని మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** ఆగస్టు 1 వారం రోజులపాటు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గడ్డబస్వపురం గ్రామంలో టీచర్ వేనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యఅతిధులుగా పంచాయితీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపధ్యాయులు కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని. ప్రకృతి సిద్ధంగా లభించే తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలి. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయి.అందుకే తల్లిపాలను అమృతంతో పోలుస్తారు. లేత పసుపుపచ్చ రంగుతో కూడిన పాలను బిడ్డకు ఇవ్వడం వల్ల పసికందు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతుంది. గుండె, చర్మ, సంబంధ వ్యాధులు, ఉబ్బసం, ఆస్తమా, బీపీ, షుగర్ రాకుండా చేస్తాయి. ఆరు నెలల పాటు శిశువుకు రో జుకు 12 సార్లు పాలు తాగించాలి. ఈ పాలు తాగిన పిల్లల్లో స్థూలకాయం వచ్చే అవకాశాలు చాలా తక్కువ. కొందరు తల్లులు తమ బిడ్డలకు డబ్బా పాలు పడుతున్నారు. అలా చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారాని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పుష్పావతి, టి ఏ లక్ష్మణ్, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు సరైంది కాదు

### - మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గౌతమి శివరాంరెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన పనులు , సొంత డబ్బులతో పూర్తి చేసిన సర్పంచుల పాలన సమయం ముగిసినప్పటి నుండి ఇప్పటి వరకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తూంటే పనులు చేసిన నాటి అప్పుల బాధలు భరించలేక కొంత మంది సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకుంటే, ఆ సమస్యలపై శాంతి యుతంగా రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అసెంబ్లీ దగ్గర నిరసన కొరకు వెళుతున్న రేవల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు వెళ్తున్న సందర్భంలో వారిని ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.వారిలో రేవల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు గౌతమి శివరాంరెడ్డి, కార్యదర్శి రమేష్ యాదవ్,శానయిపల్లి సర్పంచ్ లక్ష్మి,గోల్లపల్లి సర్పంచ్ సునీల్,గౌరి దేవిపల్లి సర్పంచ్ తిరుపతి, కోంకలపల్లి సర్పంచ్ జగదీష్ , బండరాయి పాకుల సర్పంచ్ ను రేవల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్ తరలించడం జరిగింది.ఈ విషయం పై రేవల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు గౌతమి శివరాంరెడ్డి స్పందిస్తూ శాంతి యుత ధర్నా చేసేందుకు వేళ్ళే వారిని అనవసరంగా ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదని, ఇది ఎంతవరకు సమంజసం అని అవేదన చెందారు. గతంలో ఇదే సియం మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ముసలి కన్నీరు కార్చి ఇప్పుడేమో చెప్పేదేమో మాది ప్రజా పాలన చేసేదేమో ముందస్తు అరెస్టులు అని విమర్శిస్తున్నారు.ప్రస్తుతం మనం ప్రజాస్వామ్యం లో ఉన్నామా లేక నిరంకుశ పాలనలో ఉన్నామో తెలియడం లేదు అని రేవల్లి మండలం సర్పంచుల కార్యదర్శి రమేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యనాయక్



**వెల్దండ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షులు కురిమిద్య యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మంగ్య నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూతులో బిజెపి పార్టీ సంస్థాగతంగా బలపడినప్పుడే ఎన్నికల్లో గెలవడం సాధ్యమవుతుందని. ఆయన అన్నారు. ఇటీవల కల్వకుర్తికి నియోజకవర్గానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కల్వకుర్తి పట్టణానికి అభివృద్ధి పనులకు ఎలాంటి నిధులు కేటాయించకుండా ఇక్కడ ప్రతిపాదించిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని రంగారెడ్డి జిల్లాకు తరలించడం సిగ్గుచేటు అని. ఆయన అన్నారు. కల్వకుర్తికి మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ యెన్ ఎమ్ శేఖర్ రెడ్డి. సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి. సింగిల్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి. దళిత మోర్చా మండల అధ్యక్షులు వెంకటయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య యాదవ్. నాయకులు. రామస్వామి. బాలస్వామి శశిధర్ రెడ్డి. విష్ణు గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు. తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకు కృతజ్ఞతలు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి శాలువాతో సత్కారం
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, కలెక్టర్ ఆదర్శ్ సురభి,తో మాట్లాడుతూ వెల్టూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం కల్పించినందుకు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకు, కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపిక గా వెల్టూర్ పాఠశాల మెమోంటను కలెక్టర్ ఆదర్శ్ సురభికి అందజేశారు.ఈ కార్యక్రమం లో కళ్యాణ్ రావు, తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మేందర్, అరుణ్, గంగాధర్, నవీన్ నాయుడు, ప్రతాప్, మహేష్, రాజశేఖర్, తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు



**వెల్దండ మేజర్‌న్యూస్:** ఉత్తమ సేవలతోనే గుర్తింపు వస్తుందని మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి. వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి. ఉత్తమ ఉపాధ్యాయులుగా మన్ననలు పొందిన జైపాల్ రెడ్డి పదవి విరమణ మహోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి. అల్వాల్ రెడ్డి. శశిపాల్ రెడ్డి. కృష్ణారెడ్డి. నరేష్. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించిన జాతీయ మాలల ఐక్యవేదిక

- జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హన్మంతు



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** పార్లమెంటులో బిల్లు పెట్టకుండా ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సమంజసం కాదనీ జాతీయ మల లా ఐక్యవేధిక జిల్ల అధ్యక్షుడు గ్యాంగు హన్మంతు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఒక సారి ఈ విషయంలో సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదని తీర్పు ఇవ్వడం జరిగింది ఇప్పుడు అగ్ర రాజకీయ పార్టీల ఒత్తిడి వల్ల సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు ఇది రాజ్యాంగానికి విరుద్ధమన్నారు ఈ తీర్పు విషయంపై తెలంగాణ రాష్ట్రంలోని మాలలంతా ఏకమై పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాబోయే రోజుల్లో అగ్ర రాజకీయ పార్టీలకు మాలలంతా గుణపాఠం చెప్పాలన్నారు.

## దామరగిద్ద ఎంపీడీఓ బదిలీ



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో గత కొంతకాలం విధులు నిర్వహిస్తూ అందరితో ఒక అధికారిగా కాకుండా ఫ్రెండ్లీగా మాట్లాడుతూ ప్రతి సమస్యల విషయంలో స్పందిస్తూ ఉద్యోగ రీత్యా బదిలి లో శుక్రవారం కోస్గి కి బదిలీ పై వెళ్ళడం జరిగింది అక్కడ పనిచేస్తున్న ఎంపిడిఓ సాయి లక్ష్మి దామరగిద్ద మండల ఎంపిడిఓ గా భాద్యతలు తీసుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలని అమలు చేయాలి

- పాస్ బుక్ ఆధారంగా ప్రతి రైతుకు రుణమాఫీ చేసి రైతు భరోసా అందించాలి
- బి-సీపీఎం మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ సాయికుమార్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలని అమలు చేయాలనీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ఆధ్వర్యంలో తసిల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నానుదేశించి మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ ముఖ్య హాజరై మాట్లాడుతూ పేదలందరికీ కొత్త ఆసరా పింఛన్లను 4000, వికలాంగులకు 6000 పెంచి ఇస్తామని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు వ్యవసాయ కూలీలకు, సంవత్సరానికి 12,000 జీవన భృతిని ఇస్తామని రైతు భరోసాని ఎకరానికి 15000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు అంతే కాకుండా రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం నట్టేట ముంచి సవలక్ష కొర్రీలు పెట్టిందన్నారు ప్రభుత్వం పోటకోమట చెప్తూ పాసు బుక్ ఆధారంగా ప్రతి ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని కేవలం కొంత మందికే మఫి చేసి రైతులని మోసం చేసిందన్నారు ఇప్పటికే మూడు నెలల వర్షాకాలం పూర్తి అయిన రైతు రైతు భరోసా వెయ్యకుండా మోసం చేసిందన్నారు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని,అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అనేక వాగ్దానాలను ఇచ్చి అధికారంలోకి వచ్చారు అనేకమంది పేదలు ఇల్లు లేక సొంత స్థలాలు లేక గత 15 ఏళ్లుగా రేషన్ కార్డు కోసం,ఇల్లు లేని వాళ్ళ రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేస్తామన్న ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామన్న ప్రజాపాలనలో విస్తృతంగా దరఖాస్తులు తీసుకున్నారు. ఆరు నెలలు గడుస్తున్న వాటి ఊసే లేదు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నది.నేటికీ రైతు భరోసా రైతులకు అందలేదు ఎకరానికి 15000 చొప్పున ఇస్తామని చెప్పిన నేటికి అమలు కాలేదు. 10 ఎకరాల వరకు రైతు భరోసా తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రేషన్ కార్డు ప్రాతిపదికన చేయడం సరైనది కాదని, రేషన్ కార్డు ప్రాతిపదికన లేకుండా రుణమాఫీ చేయాలనీ అన్నారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను తహసీల్దార్ జయరాములు గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులు సాయికుమార్, తయప్ప, మదు, బాల్ రాజు, రైతులు, హమ్మన ,క్రిష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా వేయించుకోవాలి

## : సిఐ చంద్ర శేఖర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పట్టణంలో వాహనాలకు నెంబర్ ప్లేట్ లేనివీ, సరియైన ధ్రువ పత్రాలు లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇరవై ద్విచక్ర వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగిందని మక్తల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా మక్తల్ సిఐ చంద్రశేఖర్,యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డిలు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల ఎక్కువ దొంగతనాలు అయ్యే అవకాశం ఎక్కువ ఉందని తెలిపారు కావున తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని సూచించారు. వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు తప్పకుండా కల్గి ఉండాలని తెలిపారు. అలాగే వాహనదారులు కింది ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు.తెలిపారు.కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉండరాదని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు.వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను.మద్యం సేవించి వాహనం నడపరాదు.ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి.డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడరాదు.చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదు మైన డ్రైవింగ్ చేయరాదని తెలిపారు.రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

# అన్నాసాగర్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలం లోని అన్నసాగర్ గ్రామంలో మహిళాభి వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారతకై మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాల ని మహిళా సాధికారత కేంద్రం కోఆరి డ్నేటర్ నర్సింహులు అన్నారు. సఖి కేంద్రం అడ్మిన్ క్రాంతి రేఖ మాట్లాడుతూ మహిళలు మరియు బాలికలు లైంగిక, శారిరక, మనసిక, గృహ హింస, మరేదైనా హింసకు గురి అయినట్లు అయితే వారికి రక్షణగా సఖి కేంద్రం నారాయణపేటలో ఉంది. 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుందన్నారు. 181 లేదా 08506-295181 కి కాల్ చేసి సమచారం ఇస్తే మేము మీ దగ్గరకు వచ్చి సహాయం అందిచడం జరుగుతుందన్నారు ఈశ్రమ్ స్వచ్ఛంద సంస్థ నరేష్ మట్లాడుతూ లేబర్ కార్డ్ ఎలా తీసుకోవాలి? లేబర్ కార్డ్ వలన కలిగే ప్రయెజనాలను చెప్పడం జరిగింది. వలస వెళ్ళి కార్మికులకు అక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా మా సంస్థ ద్వారా వారికి సహాయం చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ రూప మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాలపై, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జండర్ స్పెషలిస్ట్ నరసింహా, పంచాయతి కార్యదర్శి మైహిపాల్, అగ్రికల్చరల్ అఫిసర్ తిలక్,బ్రాంచ్ పోస్టు మాస్టర్ నీతిశ, అంగన్వాడీ టీచర్లు, అశా వర్కర్లు, మహిళ సంఘం సభ్యులు మెన్స్ రేట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ, మాజి ఉప సర్పంచ్ లాలప్ప, మాజి వార్డు మెంబర్ లు, గ్రామ పెద్దలు, కిష్టప్ప , కాశప్ప, గోవింద్ గౌడ్, హుసేన్ సబ్, రంజాన్, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై హర్షం

### - ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య



**నర్వ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు వర్గీకరణ ఎస్సీలకు న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు తీర్పును మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నర్వ మండలం నారాయణపేట జిల్లా ఎస్సీ వర్గీకరణ తీర్పుని ఆశిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందట బాని బాణసంచా కాలుస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలలో మునిగితేలుతూ హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గుడిస వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వైస్ ఎంపీపీ వినతి డాక్టర్ శంకర్ గారు ఎం వెంకటయ్య రాజు కురుమూర్తి డాక్టర్ దేవదాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేసుకున్నాం.

## శాంతి యుత మార్గం అనుసరించాలి

### -విజయకుమార్ బాపు బాటను వియవంతం చేయాలి

### -గాంధేయవాది జి.వి సుబ్బారావు



**మహబూబ్ నగర్ మేజర్‌న్యూస్:** నేటి యువత శాంతి యుత మార్గం అనుసరించాలని ప్రముఖ గాంధేయవాది జి.వి సుబ్బారావు సూచించారు. శుక్రవారంనాడు కోయిలకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపనకు గాంధీ మార్గం అనుసరించాలని కోరారు.గ్రామాల్లో నేటి యువత మత్తు.మద్యం బానిస కాకుండా ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని కోరారు. గాంధీ జి అహింస మార్గాన్ని నేడు ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న యని తెలిపారు. గాంధీ స్వరాజ్య స్థాపనకు పాలమూరు విద్యావేత్త ప్రొపెసర్ మాజీ %ఐజుూ% విజయ్ కుమార్ గాంధీ జయంతి అక్టోబర్ 2 నుంచి అలంపూర్ నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లా లో బాపు బాట పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ పాదయాత్ర ను ఉమ్మడి పాలమూరు జిల్లా విద్యావేత్తలు, విద్యార్థులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ %ఐజుూ% విజయకుమార్ పాల్గొన్నారు.

## బీఆరెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బీఆరెస్ నాయకులు అయిన అమ్మాపూర్ మాజీ సర్పంచ్ సత్యం రాంసింగ్ తాండా మాజీ సర్పంచ్ రాంనర్సింహ నాయక్ లను పోలీసులు గుర్తించి మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ శుక్రవారం బీఆరెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు హైదరాబాద్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన విషయం గమనించి వారిని ముందస్తు అరెస్టు చేసామని తెలిపారు.

## అనుమతి లేకుండా వస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కారుకొండ గేటు దగ్గర అనుమతి లేకుండా వస్తున్న ఇసుక టిప్పర్ ను నవాబ్ పేట పోలీసు కానిస్టేబుల్ లు ముడావత్ నాన్య నాయక్, శెట్టి నాయక్ లు కలిసి టిప్పర్ ను పట్టుకుని పోలీసు స్టేషన్కు తరలించారు.డ్రైవరును విచారించగా ఎలాంటి అనుమతులు లేకుండా ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి మట్టిని ఫిల్టర్ చేసి కృత్రిమంగా ఇసుకను తయారు చేసి అధికంగా డబ్బు సంపాదించడం కోసం ఈవిధంగా అక్రమానికి పాల్పడుతున్నారు అని టిప్పర్ యజమాని ఖానాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ రాజేందర్ పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ రాజెందర్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## గ్రామాలలో స్వచ్ఛదనం - పచ్చదనం విజయవంతం చేయాలి

### - జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల లో ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పంచాయితీ అధికారి కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం - పచ్చదనం అదేవిధంగా మండలంలో జరిగిన పనులపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు స్వచ్ఛంగా పచ్చదనంతో ఉండాలనే ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. 5న స్థానిక ప్రజ లతో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. యువకులు, మహిళా సంఘాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల భాగస్వామ్యంతో మొక్కలు నాటాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు శానిటేషన్, ప్లాంటేషన్, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలు తదితర అంశాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని అన్నారు. 6న మిషన్ భగీరథ నీటిని క్లోరినేషన్ చేయాలని అన్నారు. 7న మురుగు కాల్వలు, పరిసరాల శుభ్రత, 8న వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి ఇంటింటి సర్వే చేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా చేపట్టాలని సూచించారు. 9న వన మహోత్సవం నిర్వహించాలని అన్నారు. మండలంలో జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో రెగ్యులర్ గా శానిటేషన్ చేయించాలన్నారు.గ్రామాలలో 9 గంటలకు ఉండి డిఎస్ఆర్ కంప్లీట్ చేయాలన్నారు. గ్రామాలలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ మందులను పిచికారి చేయాలని సూచించారు. సెగ్రికేషన్ షెడ్డులో ఎరువు తయారీ, క్రిమిటోరియం, పల్లె ప్రకృతి వనం శుభ్రంగా ఉంచాలి. తడి పొడి చెత్త వేరు చేయాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం విధిగా డ్రైడే నిర్వహించాలని అన్నారు.కుక్కల బెడద నివారణకు వెటర్నరీ అధికారుల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ చంద్రశేఖర్, ప్రత్యేక అధికారి నాగార్జునరెడ్డి, ఏపిఓ ఇమాంఅలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాల బాలికల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మోడల్ కళాశాల బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీడిఎస్‌యు నాయకులు సంతోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ కళాశాల బాలికల వసతి గృహాన్ని విద్యార్థి సంఘం నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థుల భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థుల ఫిర్యాదు మేరకు వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్లో మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచడంతోపాటు ఏ ఎన్ ఎం ను నియమించాలని, వాష్ రూమ్స్ కు డోర్లు ఏర్పాటు చేసి శుభ్రంగా ఉంచాలని కోరారు. విద్యార్థినులకు సరిపడా నీటి వసతి కల్పించాలని సూచించారు. హాస్టల్ చుట్టు పరిసర ప్రాంతాల్లో శుభ్రపరచాలని, హాస్టల్ రూమ్ శుభ్రం చేయడానికి ఒక స్వీపర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు రాహుల్ నాయక్, విద్యార్థి నాయకులు మధు, వినోద్, నాగరాజు, అర్జున్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు పర్యావరణం పై అవగాహన కలిగి ఉండాలి

### - ప్లాస్టిక్ ఉపయోగించరాదు - మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘం యాక్షన్ ప్లాన్ స్వచ్ఛదనము - పచ్చదనముపై మునిసిపల్ అధికారులు సమావేశము ఏర్పాటు చేశారు.ఈనెల 5 నుండి 9 వరకు కార్యాచరణ నిర్వహిస్తామన్నారు. వార్డు అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాల గురించి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ,వార్డుల్లోని స్వచ్ఛత, ప్లాస్టిక్ నివారణ,చెత్త సేకరణలో తడి, పొడి వేరుచేయడం ముమ్మారంగా చేపట్టాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల తదితర కార్యాలయాలపై శుభ్రత పై సూచనలు ఇవ్వాలి అన్నారు. డెంగ్యూ పై అవగాహన, వన మహోత్సవం కార్యక్రమాలు ఏర్పాటు చేసి మొక్కలు నాటాలన్నారు.కుక్కల నివారణపై చేపట్టే చర్యలపై ప్రజలకు అవగాహన నిర్వహించాలన్నారు. వార్డు అధికారుల అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ పవన్ కుమార్, ఎం ఈ,డీఈ,ఏ ఈ టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు, మున్సిపల్ జవాన్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగస్తులకు ఘన వీడ్కోలు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగస్తులకు మాగనూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.పీ.ఓ జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అయూబ్ కాల్, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, అటెండర్ వెంకటయ్య, ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు .బదిలీపై వెళుతున్న ఉద్యోగస్తులకు ఎంపీడీవో సిబ్బంది మరియు మాజీ సర్పంచులు ,ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు ,శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాగనూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు అధికారులకు, అనధికారులకు వారు చేసిన సేవలను కొనియాడుతూ మునుముందు కూడా తాము పని చేస్తున్న ప్రభుత్వ కార్యాలయంలో కూడా మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీ ఓ విజయలక్ష్మి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, ఎంపీటీసీలు ఎల్లారెడ్డి, సుదర్శన్ గౌడు, మాజీసర్పంచులు రాజు, నర్సింలు, తిమ్మప్ప, గొల్ల నారాయణ, రవీందర్, రాఘవేంద్ర, నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్ ,కిషోర్ కుమార్, తిమ్మప్ప, నరసింహారెడ్డి, రాములు, పంచాయితీ కార్యదర్శులు వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ఎంపీటీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుట్ట పవిత్రతను కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కొల్లూరు గ్రామ శివారులోని మల్లన్న గుట్ట శివాలయ పవిత్రతను కాపాడాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు కొల్లూరు గ్రామనివాసి చింతలపురి జంగం ప్రదీప్ కుమార స్వామి తెలిపారు. పూర్వము నుండి మల్లన్న గుట్టలో వెలసిన శివాలయంలో గుట్ట చుట్టు పక్కల ఉన్న కొల్లూరు గ్రామ రైతులు, 10 తండల గిరిజనులు ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు అభిషేకం, పూజలు నిర్వహించే వారు. రోజు రోజు అభివృధి చెందుతున్న సందర్భంగా కొల్లూరు గ్రామ నివాసి జంగం నందీశ్వర్ శ్రీ చింతలపురి చిన్మయ సేవా సమితి పేరుతో శివాలయం సాకుతో మల్లన్న గుట్టను, ప్రభుత్వ గైరాన్ భూమిని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు. పూర్వము నుండి మల్లన్న గుట్ట శివాలయంలో చింతలపురి జంగం పంచక్షరయ్య శివరాత్రి రోజు పూజలు చేసి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసేవారు. పవిత్ర క్షేత్రం మల్లన్న గుట్టను, గుట్ట పక్కన ఉన్న ప్రభుత్వ గైరన్ భూమిని మల్లన్న గుట్టకు, శివాలయంకు సంబంధం లేని జంగం నందిశ్వర్ కాజేయలని ప్రయత్నం చేస్తున్న వ్యక్తికి ప్రభుత్వ గైరెన్ భూమిని ఇవ్వకుండ గ్రామ, తాండ ప్రజలకు ఉండేటట్లు చూడాలని వారు ప్రదీప్ కుమార్ కలెక్టర్ ను కోరారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు.. హర్షణీయం

## - మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిందని మొత్తం ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై విచారణ చేయగా.. ఆరుగురు సభ్యులు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండటంతో వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం చారిత్రాత్మక విషయమని, జస్టిస్ చంద్ర చుడ్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు.. సమర్థించిన సుప్రీంకోర్టు, వర్గీకరణ సమర్థనీయమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని, ఈ సందర్భంగా ఆయన అన్నారు. 1994వ సంవత్సరంలోనే అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేయగా ఓ వర్గం వారు వ్యతిరేకించి కోర్టుకు వెళ్లడంతో... వాయిదా పడిన ఎస్సీ వర్గీకరణ నేడు సుప్రీంకోర్టులో తీర్పు వెలువడడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఎస్సీ వర్గీకరణ కోసం ఎనలేని కృషి చేశారని.. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఎస్సీ వర్గీకరణ విషయంలో వినతిపత్రం అందించారని పేర్కొన్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా : ఒకరు మృతి



**ఉర్కొండ, మేజర్ న్యూస్:** అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘ టనలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు అయ్యాయి. ఊర్కొండ మండల కేంద్రంలోని జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారిపై ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మయ్య అతని కుమారుడు చంద్రయ్య (28) వ్యవసాయ పనుల నిమిత్తం టాక్టర్ తీసుకోని కల్వకుర్తిలో పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలో ని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై అతివేగంతో ప్రయాణించి అదుపుతప్పి రోడ్డు దిగి చెట్టును ఢీకొట్టడంతో బోల్తాపడి టాక్టర్ నడుపుతున్న కుమారుడు చంద్రయ్య అక్కడికక్కడే మరణించాడు. తండ్రి లక్ష్మయ్యకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై వీరబాబు ఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా గాయపడిన లక్ష్మయ్యను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దెల్ బీడ్ గెట్ దగ్గర శుక్రవారం సాయంత్రం 8 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘట చోటు చేసుకొంది గ్రామస్తుల కథనం మేరకు దామరగిద్ద గ్రామానికి చెందిన ఎనికేలా లాలప్ప (25) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు ఇంకో వ్యక్తికి తీవ్ర గాయాలై జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు

# స్వచ్ఛదనం- పచ్చదనంపై పాఠశాలల్లో వ్యాసరచన ఉపన్యాస పోటీలు : డీఈఓ రవీందర్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం న్యూట్రి గార్డెన్లు విస్తృతంగా ప్రచారం చేయడం కోసం జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మరియు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ అవగాహన కలిగించడంలో భాగంగా ప్రతి పాఠశాలలో వ్యాసరచన ,ఉపన్యాస పోటీలను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన ,ఉపన్యాస అంశము -పాఠశాలల్లో స్వచ్ఛదనం -పచ్చదనం, న్యూట్రి గార్డెన్స్ పై నిర్వహిస్తారు. 5వ తేదీన పాఠశాల స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసము, 7న మండల స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసము, 9న జిల్లా స్థాయిలో వ్యాసరచన ఉపన్యాసము విద్యార్థులకు నిర్వహిస్తారు. పాఠశాలల్లోని 6 ,7 తరగతు లకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తారు. పాఠశాల స్థాయిలో 8, 9 ,10 తరగతుల విద్యార్థుల నుండి ప్రథమ స్థాయి పొందిన వారిని మండల స్థాయిలో పోటీలకు, మండల స్థాయిలో పోటీలలో ప్రథమ స్థాయి పొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపుతారు. ఈ పోటీల నిర్వహణలో పాఠశాల స్థాయిలో తెలుగు, జీవశాస్త్ర ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. మండల స్థాయిలో తెలుగు పండితుల సేవలను న్యాయ నిర్ణయితలు స్వీకరించాలి. జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలోని బృందం న్యాయ నిర్ణయితలను సూచిస్తుంది అన్నారు .ఈ కార్యక్రమాన్ని అత్యంత ముఖ్యమైన కార్యక్రమముగా సేకరించి నిర్వహించాల్సిందిగా డాక్యుమెంటేషన్ పాఠశాల మండల స్థాయిలలో తప్పకుండా నిర్వహించాల్సిందిగా డిఇఓ ఆదేశాలు జారీ చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మక తీర్పు, వర్గీకరణ అమలు విషయం పట్ల

## - రాజాపూర్ మండల కేంద్రంలో పలు పార్టీల నాయకుల పాలాభిషేకం





**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిందని మొత్తం ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై విచారణ చేయగా.. ఆరుగురు సభ్యులు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండటంతో వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం చారిత్రాత్మక విషయమని, పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. శుక్రవారం రాజాపూర్ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు.. సమర్థించిన సుప్రీంకోర్టు, వర్గీకరణ సమర్థనీయమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. 30 ఏళ్లకు పైగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వర్గీకరణ పై ఎన్నో పోరాటాలు చేసి వర్గీకరణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయం

## - బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కాటెపాగ ఆనంద్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు,మాదిగ మాదిగ ఉప కులాలు అందుకోవడంలో నష్టపోయారని గురువారం సుప్రింకోర్టు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన చారిత్రాత్మక మైన తీర్పుతో ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల పోరాటం వారి కృషి ఫలించిందని బీజేపీ రాజాపూర్ మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన కాటెపాగ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించినందుకు మాదిగ జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత ముప్పై ఏళ్ల నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ ఎస్సి వర్గీకరణపై పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే అనీ ఈ ఎస్సి వర్గీకరణ అంశం పైన బీజేపీ పార్టీ కేంద్రప్రభుత్వం మద్దతు తెలపడంతోనే ఈరోజు సుప్రింకోర్టులో వర్గీకరణపై సానుకూలంగా తీర్పు వచ్చిందని అందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణా వచ్చినప్పుడు ప్రత్యక్షంగా మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని మాట ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ఆ హామీని నెరవేర్చారన్నారు. ఇందుకు మాదిగ మాదిగ ఉపకులాల తరుపున మందకృష్ణ మాదిగకు మరియు తెలంగాణా బీజేపీ పార్టీకి, ఎస్సి వర్గీకరణ అంశం తన భుజాలపైన వేసుకొని మందకృష్ణకు మద్దతుగా నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మాదిగ మాదిగ ఉప కులాల సామాజిక వర్గం రుణపడి వుంటుందని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును మనస్పూర్తిగా స్వాగతిస్తున్నామని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

# బీసీలకు న్యాయం చేయాలని జ్యోతిబాపూలే, సాహు మహారాజ్ విగ్రహాలకు వినతి పత్రాలు

## -45 శాతం రిసర్వేషన్ కల్పించాలి -బిసి భవనాలు నిర్మించాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలోని మహాత్మ జ్యోతి రావు పూలే,సాహూ మహారాజ్ చిత్రపటానికి జిల్లా బీసీ మేధావుల సంఘం అధ్యక్షుడు పాండురంగం, ప్రధాన కార్యదర్శి నందేల్లి ప్రభాకర్, సలహాదారు వై అంజయ్య యాదవ్ ల సమక్షంలో వినతి పత్రం ఇచ్చారు. ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలో 60% పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు భారతదేశపు గడ్డపైన నివాసిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్ముకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు .బీసీ విద్యార్థుల భవిష్యత్తును నిండుగా మంచుతున్నారని అన్నారు. బీసీలకు రావాల్సిన సంక్షేమ పథకాలు అంతంత మాత్రమే ఇచ్చి ఇవ్వనట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ 45% పైగా అమలు చేయాలని అన్నారు. బీసీ మేధాల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి. పాండురంగం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో బీసీ భవనాలను అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ,సాహూ మహారాజ్ విగ్రహాలను ప్రతి మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీలకు రావలసిన నిధులను ఎక్కువ మొత్తంలో కేటాయించాలి అన్నారు. బీసీ కులాలకు రాజకీయంగా, కార్పోరేషన్ చైర్మన్లుగా,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బిసి మహిళ అధ్యక్షురాలు వనజ ,స్వప్న, వెంకట్రాముడు ,టి. భాస్కరయ్య, రామచందర్ జి ,మల్లికార్జున్ ,శాంతి, సుశీల ,రుక్మిణి పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోనే ఉత్పాదకత పెరుగుదల

● యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం జగదీష్ కుమార్ ● 'ఎంపవర్రింగ్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్ సదస్సు ప్రారంభం



హైదరాబాద్, ఆగస్ట్ 2024: నాణ్యమైన విద్యతోనే ఉత్పాదకత పెరుగుతుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం జగదీష్ కుమార్ తెలిపారు. ఇది ఆర్థిక వ్యవస్థ బలాన్ని పెంచుతుందన్నారు. ఫిక్కీ, తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలోహైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసిన 'ఎంపవర్రింగ్ ఎడ్యుకేషన్ ఎకోసిస్టమ్' సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత విద్యా రంగాన్ని పరిశీలిస్తే, మన వద్ద ఉన్న 4.3 కోట్ల మంది విద్యార్థులలో, దాదావు 94 శాతం మంది విద్యార్థులు 482 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 487 ప్రభుత్వ నిధులతో నడిచే విశ్వవిద్యాలయాలు 130 మంది డీమ్డ్ టు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఉన్నారన్నారు. కలలను సాకారం చేసుకోవాలంటే.. మన ఉపాధ్యాయులే మన విద్యా వ్యవస్థకు పునాది అన్నారు. ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. సహజంగానే మనం స్థిరమైన, సురక్షితమైన, శాంతియుతమైన,ఆరోగ్యకరమైన భవిష్యత్తును కలిగి ఉండాలని కోరుకుంటామన్నారు. అయితే, అనేక సమస్యలు కూడా ఉన్నాయన్నారు. ఉదాహరణకు పెరుగుతున్న జనాభా,స్వచ్ఛమైన శక్తి, స్వచ్ఛమైన నీరు, ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, పేదరికం, అస్థిర ఆర్థిక వ్యవస్థ, వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల తదితర సవాళ్లు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు ఆకాంక్షలు, మరోవైపు సవాళ్లు ఉన్నాయన్నారు. యువ ఛాలెంజర్‌లకు శిక్షణ ఇచ్చినప్పుడు మాత్రమే వీటిని పరిష్కరించగలమన్నారు. దీనికి పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు మన విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావాల్సిన్ అవసరం ఉందన్నారు. మనం ఎన్‌ఈపీ 2020 అనే విజన్ డాక్యుమెంట్‌ను కలిగి ఉన్నామన్నారు. ఇది మన కోసం మనం ఏర్పరచుకున్న కలను ఎలా సాధించుకోవచ్చనే దానిపై ఒక రోడ్ మ్యాప్‌ను చూపుతుందన్నారు. దీని ప్రాథమిక లక్ష్యాలు చాలా స్పష్టంగా ఉన్నాయన్నారు. అవి అభ్యాస ఫలితాల ఆధారిత విద్యను అందించడం, విద్యార్థులకు వ్యక్తిగత విద్యను అందించడం, విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని విద్యను అందించడం అన్నారు. ఈ మూడు అవసరాలు పరస్పర విరుద్ధమైనవిగా కనిపించవచ్చన్నారు. కానీ దానిని గ్రహించడానికి పరిష్కారాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే మాలావియా మిషన్ టీచర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇది ఉచిత ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమం అన్నారు. అన్ని విద్యా సంస్థలకు నా అభ్యర్థన ఏమిటంటే.. ఈ సామర్థ్య పెంపుదలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను చేపట్టేందుకు ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని కోరారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధనా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. యూజీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆశ్చర్యపోయానన్నారు. పెద్ద సంఖ్యలో విశ్వవిద్యాలయాలలో ఆర్‌డీ సెల్ అనే భావన లేదన్నారు. మార్గదర్శకాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పుడు వందలాది విశ్వవిద్యాలయాలు ఆర్‌డీ సెల్‌ను స్థాపించాయన్నారు. ప్రాజెక్ట్ ప్రతిపాదనను ఎలా రూపొందించాలో అధ్యాపకులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే, 25 శాతం కంటే తక్కువ ప్రాజెక్ట్ ప్రతిపాదనలు నిధులు పొందుతాయన్నారు. స్టార్టప్ కంపెనీతో పరిశోధనలను వాణిజ్యీకరి ంచడంపై అధ్యాపకులకు అవగాహన ఉందన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థలో ఎదుర్కొంటున్న ఇతర సవాలు ఏమిటంటే, మా వ్యాపారాన్ని నిర్వహించే సంప్రదాయ మార్గాలను ఉపయోగించడం అన్నారు.

# దీప్ మేళాను ప్రారంభించిన కావ్య కిషన్ రెడ్డి

## మూడు రోజుల పాటు హైటెక్స్‌లో దీప్ మేళా





హైదరాబాద్, మేజర్ న్యూస్: అటల్ బిహారీ వాజపేయి ఫౌండేషన్ ఛైర్పర్సన్ కావ్య కిషన్ రెడ్డి హైటెక్స్ లో దీప్ మేళా ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ మేళా మూడు రోజుల పాటు నిర్వహిస్తారని దీప్ మేళా అధ్యక్షురాలు రాధిక మలానీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ, దాదావు 200 పైగా ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు చెందిన కాళాకృాఎతులు, దుస్తువులు, ఇతర గృాఎహోపకరాణాలు అన్నీ ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఈ మేళా ద్వారా వచ్చిన ఆదాయంతో దీపిక్షా మహిళా క్లబ్ స్వతం గా పాఠశాలను నిర్వహించడం గర్వించదగిన విషయం..దీపిక్షా మహిళా క్లబ్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. 60 ఏళ్ల సుదీర్ఘ వారసత్వంతో, ఈ క్లబ్ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు మద్దతు అందించడంలో మరియు ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో కృాఎషి చేస్తుంది. 1987 నుండి దీపిక్షా మహిళా క్లబ్ కన్యక గురుకుల్ హై స్కూల్ను నిర్వహించి, సుమారు 1700 విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుంది. దీపిక్షా మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాధిక మలానీ మాట్లాడుతూ, క్లబ్ సభ్యులు దీప్ మేళా కోసం సన్నాహాలు చేశారు. ప్రతి ఒక్కరి కృాఎషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఆగస్టు 2 నుండి 4వ వరకు మూడు రోజుల పాటు ఈ మేళా జరగుతుందని తెలిపారు. ఈ మేళా ద్వారా వచ్చిన ఆదాయాన్ని ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ మేళాలో ప్రదర్శించబడే ఉత్పత్తులు ఎలైట్ ఆభరణాలు, డిజైనర్ వస్త్రాలు, చేతిపనులు, జీవనశైలి వస్తువులు, బహుమతులు, పోషకాహార గృాఎహ ఉత్పత్తులు, చర్మ సంరక్షణ ఉత్పత్తులు వంటి ఎన్నో రకాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో దీపిక్షా మహిళా క్లబ్ సభ్యులు 2024-25, అధ్యక్షురాలు రాధిక మలానీ,ఐపీపీ: సునీత గగ్గర్, ఉపాధ్యక్షురాలు ప్రియాంక బహేటి, కార్యదర్శి: సంజీత జైన్, ఖజానాదారు: భావన సంఘ్వి, సహ కార్యదర్శి మీనాక్షి భురారియా,సహ ఖజానాదారు శివాని తిబ్రివాల్, సభ్యురాలు ఇంద్ర దొచనియా, సలహాదారు ఉషా సంఘ్వి పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రకువెళ్ళి తిరిగొచ్చిన టిఎన్‌జిఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ తనయుడు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓస్. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ము జీబ్‌హుస్సేనీ తనయుడు సయ్యద్ అసదుద్దీన్ వారి బంధువులు సయ్యద్ నవాజుద్దీన్,మహ్మద్ బిలాలుద్దీన్‌లుకల్సి ఇటీవలే పవిత్ర క్షేత్రమైన సౌదీ అరెబియాలోగల ఉమ్రా యాత్రను ముగించుకుని క్షేమంగా నగరానికి చేరుకున్న సందర్భంగా బుధవారం ప్రత్యేకంగా ముజీబ్‌హుస్సేనీ,ఉమ్రా యాత్రకు వెళ్ళి వచ్చిన వారికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ పవిత్ర మక్కా మదీనా యాత్రను సందర్శించిన తన తనయుడు ,బంధువులకి ఘనంగా స్వాగతం పలికినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలని, నూతన ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ కార్యక్రమంలో భారతదేశంలోనే మొదటి స్థానంలో ఉండాలన్నారు. ఉద్యోగులందరు ముందుకుపోవాలని, అల్లాను ప్రార్థిస్తున్నానని సయ్యద్ అసదుద్దీన్ అన్నారు.



## ఇనార్బిట్ మాల్‌లో 'రోస్సో బ్రూనెల్లో' స్టోర్ ప్రారంభం

### - ప్రీమియం లెదర్ ఫుట్‌వేర్ కు ప్రసిద్ధి



హైదరాబాద్, ఆగస్ట్ 2024: లగ్జరీ ఫుట్‌వేర్, యాక్సెసరీస్ కు ప్రసిద్ధి చెందిన 'రోస్సో బ్రూనెల్లో' స్టోర్ ను హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రోస్సో బ్రూనెల్లో లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సాహిల్ మాలిక్ మాట్లాడుతూ లెదర్ ఫుట్‌వేర్ అందించడంలో ఎన్నో ఏళ్ల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఉన్నామన్నారు. రోస్సో బ్రూనెల్లో బూట్లు పరిపూర్ణమైనవన్నారు. ఇవి ఇటాలియన్ సంప్రదాయంలో ఉంటాయన్నారు. డిజైన్‌లు అధునాతనతనకు చిరునామాగా చెప్పవచ్చన్నారు. ఆధునికతకు క్లాసిక్ శైలి మిళితమన్నారు. ఈ బూట్లు చేతితో తయారు చేయబడినవన్నారు. నాణ్యతకు మారుపేరని, ఎంతో సౌకర్యంగా ఉంటాయని చెప్పారు.ప్రారంభ ధర పురుషులకు రూ. 8,999, రూ. మహిళలకు రూ.5,999 నుంచి ఉంటాయన్నారు. ఈ ఫుట్‌వేర్ ఫ్యాషన్ ఔత్సాహికులను ఎంతగానో ఆకట్టుకుటాయని తెలిపారు. రోస్సో బ్రూనెల్లోను ప్రత్యేకంగా ఉంచేది.. హస్తకళ, టైమ్‌లెస్ డిజైన్ అన్నారు. ప్రతి షూ ఇటలీలోని ఫ్లోరెన్స్‌లోని బ్రాండ్ డిజైన్ స్టూడియోలో నుంచే వస్తాయన్నారు. ఇవన్నీ చేతితో తయారు చేసిన కళాఖండాలేనని తెలిపారు.కస్టమర్ సంతృాఎప్తికి ఈ బ్రాండ్ పెట్టింది పేరన్నారు. ప్రతి షాపింగ్ అనుభవాన్ని ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా చేస్తుందన్నారు. రోస్సో బ్రూనెల్లో హైదరాబాద్‌కు రావడంతో నగర ఫ్యాషన్ రంగాన్ని ఎలివేట్ చేసేలా ఉందన్నారు. రోస్సో బ్రూనెల్లో లేడీస్ ఫుట్‌వేర్ శ్రేణిని హైదరాబాద్ మార్కెట్‌కు పరిచయం చేస్తున్నామన్నారు. ఫ్యాషన్ ప్రేమికులకు గ్రేస్, అధునాతనతతో కూడిన ఫుట్‌వేర్, యాక్సెసరీస్ అందుబాటులో కలవన్నారు. రోస్సో బ్రూనెల్లో అద్భుతంగా డిజైన్ చేసిన మొకాసిన్స్, లోఫర్లు మార్కెట్‌లో ముందుంటాయని తెలిపారు. ఇది మాంక్ పట్టీలు, లేస్-అప్‌లు, చెప్పులు,మ్యూల్స్, బూట్‌లను అందిస్తుందన్నారు. మహిళల కోసం, హీల్స్, ఫ్లాట్‌లు, వెడ్జెస్, మ్యూల్స్, మొకాసిన్స్, బూట్లు ఉన్నాయన్నారు. యాక్సెసరీ లైన్‌లో బెల్ట్‌లు, షూ కేర్ ప్రొడక్ట్‌లు ఉన్నాయని చెప్పారు. భారతదేశంలో విలాసవంతమైన స్టోర్లు, టాటా క్లిక్ లగ్జరీ, మింత్రా, రోస్సో బ్రూనెల్లో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇనార్బిట్ మాల్‌లోని ఈ కొత్త స్టోర్ ఇటాలియన్ లగ్జరీని ప్రతిబింబించేలా రూపొందించబడిందని చెప్పారు. సొగసైన లైన్‌లు, ప్రీమియం మెటీరియల్‌లు,క్రీమ్, లేత గోధుమ రంగు, మృాఎదువైన బూడిద రంగులతో కూడిన రంగుల పాలెట్‌తో పాటు రిచ్ వుడ్ టోన్‌లు, బంగారు స్వరాలతో ఆధునిక శైలిని క్లాసిక్ ఇటాలియన్ ఫ్లెయిర్‌తో మిళితం చేస్తుందన్నారు. సౌకర్యవంతమైన సీటింగ్ కస్టమర్లు విశ్రాంతి తీసుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. వినియోగదారుల సంతృాఎప్తి పట్ల మా నిబద్ధత తిరుగులేనిదన్నారు. ఇప్పటివరకు మా విజయానికి అదే కారణమని తెలిపారు.

## ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభం

### - హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధక శక్తే లక్ష్యం

హైదరాబాద్,మేజర్ న్యూస్: హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధక శక్తే లక్ష్యంగా ఓఆర్‌ఎస్‌ఎల్ ఆధ్వర్యంలో సరికొత్త ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభమైంది. ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వనుంది. హైడ్రేషన్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది. సరైన మొత్తంలో చక్కెర, ఎలక్ట్రోలైట్స్, జింక్, సెలీనియం వంటి రోగనిరోధక పోషకాల ప్రత్యేకమైన మిశ్రమంతో రూపొందించబడింది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులను రికవరీకి చేస్తుంది. ఓఆర్‌ఎస్‌ఎల్ ఇమ్యూనిటీ+ అనేది బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న అన్ని వయసుల వారికి అనుకూలంగా ఉంటుంది. ఈ సందర్భంగా మెడికల్ సేఫ్టీ సైన్సెస్ హెడ్ - ఇండియా డాక్టర్ ప్రీతి ఠాకోర్ మాట్లాడుతూ ఈ డ్రింక్ డీహైడ్రేషన్ నుంచి త్వరగా కోలుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. సైన్స్ మద్దతుతో అత్యుత్తమ రుచితో పాటు కీలక పోషకాలతో రూపొందించారని తెలిపారు. ప్రతి ఉత్పత్తి వేగవంతమైన రికవరీకి తోడ్పడేందుకు వివిధ రకాల హైడ్రేషన్ అవసరాలు తీర్చనుందన్నారు. ఓఆర్‌ఎస్‌ఎల్ ఇమ్యూనిటీ+ ఎలక్ట్రోలైట్స్, ఇమ్యునోన్యూట్రియెంట్లతో సరైన హైడ్రేషన్ అందిస్తుందని తెలిపారు. రోగనిరోధక వ్యవస్థకు మద్దతుగా ఉంటాయన్నారు. హైడ్రేషన్ కోసం సాధారణంగా నీరు ఇస్తారన్నారు. శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి నీరు మాత్రమే సరిపోదన్నారు. అనారోగ్యం సమయంలో శక్తి సరిపోదని, దీంతో శక్తి అవసరం అవుతుందన్నారు. ద్రవాలు, ఎలెక్ట్రోలైట్స్, ఎనర్జీ (ఎఫ్ఈఈ) రీప్లెస్మెంట్ నాన్-డైరియాల్ అనారోగ్యాలలో లోపాలను పరిష్కరించడానికి అవసరమన్నారు. అడ్వాన్జ్ కేర్ పోర్ట్‌ఫోలియోలో ఓఆర్‌ఎస్‌ఎల్ ప్లస్ యాక్టివ్ +, ఓఆర్‌ఎస్‌ఎల్ రీహైడట్ + కూడా ఉన్నాయి.ఓఆర్‌ఎస్‌ఎల్ ప్లస్ యాక్టివ్ + అనేది ఎలక్ట్రోలైట్లు, కార్బోహైడ్రేట్లు, టౌరిన్తో హైడ్రేషన్, ఎనర్జీ, కండరాల మద్దతు కోసం రూపొందించబడింది. ప్రత్యేకించి అతిసారం లేని డీహైడ్రేషన్ నుంచి కోలుకునే వారికి ఈ పానీయం 2ఎక్స్ శక్తిని (104 కేసీఏఎల్) అందజేస్తూ హైడ్రేటెడ్, శక్తివంతంగా అనుభూతి చెందడానికి సహాయపడుతుంది. విటమిన్ సీ, టౌరిన్తో పాటు సోడియం, పొటాషియం, క్లోరైడ్, కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లను కలిగి ఉంటుంది. జ్వరం, అలసట వంటి అనారోగ్యాల నుంచి ప్రేరేపిత విరేచనాలు కాని డీహైడ్రేషన్ వ్యక్తులకు సహాయకంగా ఉంటుంది. వృాఎద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులలో ప్రత్యేకించి వివిధ పరిస్థితులలో డీహైడ్రేషన్ నుంచి కోలుకుంటున్న వారిలో హైడ్రేషన్ మద్దతుగా రూపొందించబడింది. ఓఆర్‌ఎస్‌ఎల్ అడ్వాన్జ్ కేర్ ఫార్మసీలు, ఈకామర్స్ అన్ని వాణిజ్య ప్లాట్ఫారమ్లలో అందుబాటులో ఉంది.

# అంగన్వాడి కేంద్రంలో సదుపాయలు లేక ఇబ్బందులకు గురవుతున్న చిన్నారులు




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణం లోని గోకుల్ నగర్ కాలనీ 15 వా వార్డ్‌లో గల అంగన్వాడీ కేంద్రములో తాగునీటి కోసం నల్ల కనెక్షన్ లేక బాత్రూమ్ సదుపాయం లేక ఇబ్బందులకు గురి అవుతున్న చిన్నారులు సంబంధిత మున్సిపల్ చైర్మన్ దయచేసి ఈ యొక్క అంగన్వాడీకి సదుపాయాలు కలిగించి చిన్నారులకు ఇబ్బంది లేకుండ చెయ్యాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు. గత పాలకులు ఎన్నడూ పట్టించుకోలేదని, దయచేసి మీరు చిన్నారులకు ఇబ్బందులు లేకుండా చేసి వెంటనే తగు చర్యలు తీసుకుని చిన్నారుల దాహాన్ని తీర్చాలని కోరుకుంటున్నారు.

# నేడు నర్వ మండల కేంద్రానికి డీకే,అరుణ రాక

## - బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి సింగల్ విండో మాజీ అధ్యక్షులు



**నర్వ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ పార్లమెంట్ సభ్యురాలుగా గెలిచిన తరువాత మొట్ట మొదటిసారిగా నర్వ మండల కేంద్రానికి వస్తున్న సుభ సందర్భంగా స్వాగతం సుస్వాగతం పలుకుతూ, నేడు నర్వ మండల కేంద్రంలో సింగిల్ విండో ఆవరణలో నిర్మించిన భవనాన్ని ప్రారంభం చేయడానికి ఉదయం 10 గంటలకి నర్వ గ్రామానికి వస్తున్నారని తెలియ జేస్తూ నర్వ మండల కేంద్రంలోని బీజేపీ కార్యకర్తలు , నాయకులు హాజరు కావాల్సిందిగా కోరుతూ, అదేవిదంగా నర్వ సింగిల్ విండో పరిధిలోని రైతులు గతంలో (2020,21 %డ%.22) 3 సంవత్సలు, 6 సీసన్లు రైతులు పండించిన వరి ధాన్యాన్ని స్వంత ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లులకు రవాణా చేసిన రవాణా డబ్బులు దాదాపు 44 లక్షల రూపాయలు ఇంతవరకు చెల్లించలేదు, కావునా రవాణా డబ్బులు రావాల్సిన రైతులు, రవాణా డబ్బులు ఇవ్వవలసిన సింగిల్ విండో ప్రస్తుత అధ్యక్షలు, ఉపాధ్యక్షలు మరియు డైరెక్టర్ల, అదేవిధంగా గతంలో రైతుల తరపున ధర్నా చేసిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరై రైతులకు మేలు జరిగేటట్లు కృషి చేయాలని కోరుచున్నాను.

# వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రతి వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శుక్రవారం మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ట్రైని కలెక్టర్ గరిమా నురుల తో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రికి ప్రతిరోజు ఎంతమంది రోగులు వస్తున్నారని వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్ని రికార్డులు, రిజిస్టలను పరిశీలించారు. ఆసుపత్రిలో మందులు సరఫరా స్టాక్ గురించి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వచ్చే సమయానికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డాక్టర్ల ను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని వివరాలు తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్ని ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నా సుచించారు. అనంతరం జిల్లాకలెక్టర్, ట్రైనీకలెక్టర్ తాహసిల్దార్ర ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీ సాధారణం అందించిన సేవలు స్థిరకాలం

## - జిల్లా కలెక్టర్ బడవత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి గా గత ఎనిమిది సంవత్సరాలు గా విశేష సేవలు అందించి శేర్లింగం పల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి బదిలీ అయిన సందర్భంగా డా కె సుధాకర్ లాల్‌కి బదిలీ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా భాధ్యతలు తీసుకున్న డా. స్వరాజ్య లక్ష్మికి ఆత్మీయ ఆహ్వానం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బడవత్ సంతోష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బడవత్ సంతోష్ మాట్లాడుతు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఎనిమిదేళ్లుగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి గా విశేష సేవలు అందించి జిల్లా వైద్య రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని, వైద్యులను మరియు సిబ్బందిని సమన్వయ పరుస్తూ.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేశారని ఉద్యోగి జీవితంలో బదిలీ సాధారణం అని అందించిన సేవలే చిరకాలం గుర్తుంటాయని, మీరు అందించిన సేవలు అభినందనీయం అని అన్నారు. అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉ%శీ%టూ ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేశారనీ, ఆయన అందించిన సేవలను అభినందించి ప్రశంసించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో అందించినట్లె శేర్లింగంపల్లి జిల్లాలో తనదైన శైలిలో పనిచేస్తూ.. ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లా లో విధులు నిరహణకు మీ అందరి సహకారం ఎంతో ఉందని ఆరోగ్య శాఖ లో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల అమలులో మన జిల్లా ఉత్తమ స్తానంలో నిలపడంతో పాటు, మన జిల్లా ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా అని కొవిడ్ టైం లో మన జిల్లా ప్రజలు సహకరించిన తీరు వారికి అందించిన సేవలు జీవితం మొత్తం గుర్తుంటుందని జిల్లా కలెక్టరు మరియు అధికారులు, వైద్య సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రమాదేవి , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియ, డిప్యూటీ డి.ఎమ్. ఎచ్.ఓ. డా. వెంకట్ దాస్ , ప్రోగ్రామ్ అధికారి డా. శ్రీనివాసులు డిఐఓ డా. రావి నాయక్ , ప్రోగ్రామ్ అదికారులు, జనరల్ ఆసుపత్రి ఆర్ ఎమ్ ఓ డా. రవిశంకర్, డా. నరహరి, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిఎస్పీ శ్రీనివాసులు, ఐ.ఎమ్.ఏ అధ్యక్షుడు డా. చెన్నయ్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు ఎవరికీ తీసిపోరు

## - క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం పై హర్షం వ్యక్తం - మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** గ్రామాల్లోని క్రీడాకారులు ఎవరికీ తీసిపోరని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేయాలనే నిర్ణయం తీసుకోవడం చాలా మంచి నిర్ణయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. క్రీడలపై చర్చలో భాగంగా మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వం క్రీడాకారులకు సరైన వసతులు కల్పించడంలో విఫలమైందని అన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం తోపాటు సరైన వసతులు, సరైన ఆహారం కల్పిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. తాను గతంలో క్రికెట్ మీద మక్కువతో చాలా ఏళ్ళ కిందట మహారాష్ట్రకు వెళ్లానని, అజారుద్దీన్, సచిన్, మంజ్రేకర్ లాంటి వారితో కలిసి ప్రాక్టీస్ చేశానని చెప్పారు. అయితే అక్కడివారికే ఎక్కువ అవకాశాలు వచ్చేవని,తనకు అవకాశాలు తక్కువ వచ్చినా బౌలర్ గా రాణించానని అయితే దురదృష్టవశాత్తూ యాక్సిడెంట్ కారణంగా ఆటకు దూరం కావాల్సి వచ్చిందని వాపోయారు. నారాయణపేట ఎమ్మెల్యే సైతం క్రీడల్లో రాణించారని గుర్తు చేశారు. తన కుమారుడు వాకిటి అచ్యుత్ రామ్ ను వీవీఎస్ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీ లో అత్యుత్తమ కోచింగ్ ఇప్పిస్తున్నామని, తన చెల్లెలు కూతురు అనన్య వాలీబాల్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటుతూ, ప్రస్తుతం చైనాలో పోటీల్లో పాల్గొంటున్నదని తెలిపారు. మక్తల్ లాంటి రూరల్ ప్రాంతం నుంచి చాలా మంది క్రీడాకారులను పీఈటీలు నాణ్యమైన కోచింగ్ ఇచ్చి ఆణిముత్యాలు గా మారుస్తున్నారని, అయితే సరైన ప్రోత్సాహం, వసతులు, ప్రాపర్ డైట్ అందిస్తే గ్రామాల నుంచి సైతం క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలకు పెద్ద పీట వేసే దిశగా నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామమని అన్నారు.

# డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభం

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024- 25 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాల ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.డిగ్రీ కోర్సుల్లో బిఏ ,బీకాం ,బీఎస్సీ తెలుగు ,ఇంగ్లీష్ ,ఉర్దూ మీడియంలలో చేరడానికి అవకాశమని తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, రెండు సంవత్సరాల ఐటిఐ డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల ఆగస్టు 18 వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు సంబంధిత సర్టిఫికెట్లతో స్టడీ సెంటర్ ను సంప్రదించాలని కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజును ఈ నెల ఆగస్టు 18 వ తేదీలోగా ఆన్లైన్లో చెల్లించాలని తెలియజేశారు. ఇతర వివరాలకోసం 7382929757ను సంప్రదించాలన్నారు.

# తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం : పిఎచ్ సి డా.రాజశేఖర్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** పుట్టిన పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యాన్ని ఇస్తాయని డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన గర్భిణీలు. బాలింతలకు తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు పాలు పట్టించడం భాద్యతగా భావించాలన్నారు. కొందరు బిడ్డకు పాలు పట్టించడాన్ని నాముషిగా భావిస్తున్నారని పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని లేనిచో తల్లి బిడ్డ అనారోగ్యానికి గురయ్యే ఆస్కారం లేకపోలేదన్నారు. ప్రతి తల్లి తమ పిల్లలకు సంవత్సరం వరకు పాలు పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఏడ్యూకెటర్ కేశవులు.సూపర్ వైజర్ విజయకుమారి. ఎఎన్ఎంలు. అంగన్వాడీ వర్కర్ లు. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456